# కాగజ్‌నగర్‌లో నరకాసుర దహనం



కాగజ్‌నగర్ రూరల్, అక్టోబర్ 21, ప్రభాతవార్త

కాగజ్‌నగర్ పట్టణం పొట్టి శ్రీరాములు చౌరస్తా సమీపంలోని భవ్య మార్కెటింగ్ ఎదురుగా సోమవారం నరకచతుర్దశి సందర్భంగా నరకాసుర దహనం కార్యక్రమం నిర్వహించారు. శ్రీశ్రీశ్రీ త్రిదండి రామానుజ చిన జీయర్ స్వామి మంగళ శాసనములతో ఘనంగా నిర్వహించారు. నరకాసురున్ని చిన్నారులచే దహనం చేయించడం విశేషం. సిర్పూర్ ఎమ్మెల్యే డాక్టర్ పాల్వాయి హరిష్ బాబు, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ రాచకొండ గిరిష్, వ్యాపారస్తులు చిలువేరు సత్యనారాయణ, గణపవరం ప్రకాశ్, కమల్ కిషోర్ బంగ్, జగదీష్ అసావా, హనుమాన్ అసావా, బంకట్ అసావా జి. ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.




# ఆదిలాబాద్ వార్త



మంచిర్యాల, కొమురం భీం ఆసిఫాబాద్, నిర్మల్

బుధవారం 22, అక్టోబర్ 2025


# ఆకాశాన్నంటిన వెలుగులు..

*** ఇంటింటా దీపావళి సంబరాలు * భక్తిశ్రద్ధలతో లక్ష్మీదేవి పూజ**

కాగజ్‌నగర్ రూరల్, అక్టోబర్ 21, ప్రభాతవార్త



దీపావళి పండుగను సోమ,మంగళవారాల్లో మండలంలోని గ్రామాల వాసులు, పట్టణవాసులు ఘనంగా జరుపుకొన్నారు. భక్తిశ్రద్ధలతో లక్ష్మీదేవి పూజలు నిర్వహించారు. వాణిజ్య, వ్యాపార దుకాణాలను రంగురంగుల విద్యుద్దీపాలతో అలంకరించారు. వ్యాపారవేత్తలు పాత ఖాతాలు మూసేసి కొత్త పుస్తకాలు తెరిచారు. ఈ సందర్భంగా వారు కుటుంబ సమేతంగా దుకాణాల్లో లక్ష్మీపూజ నిర్వహించారు. పండుగ సందర్భంగా కొత్తగా కొనుగోలు చేసిన వాహనాలకు ప్రత్యేక పూజలు చేశారు. స్థానిక వినయ్‌గార్డెన్‌లో ఏర్పాటు చేసిన టపాసుల దుకాణాల్లో ప్రజలు కొనుగోలు సందడి కనిపించింది. మార్కెట్లో బంతిపూలకు డిమాండు ఉండటంతో కొన్నిచోట్ల రెట్టింపు ధరతో విక్రయించారు. అలాగే ఇంటిల్లిపాది ఇంట్లో వివిధ ఆకృతుల దీపాలను పూలతో అందంగా అలంకరించారు. ఇంటి గుమ్మాలకు మామిడి తోణాలు కట్టారు. ఇంట్లో లక్ష్మీదేవి చిత్రపటాన్ని ఉంచి ప్రత్యేక పూజలు చేశారు. లక్ష్మీదేవిని సాదరంగా ఇంట్లోకి ఆహ్వానించే విధంగా మహిళలు ఇంటి ముందు రంగరంగుల ముగ్గులు వేశారు. ఇలా చీకటిని చీల్చి వెలుగునిచ్చే ఈ పండుగను కుటుంబ సభ్యులు ఎంతో ఆనందంగా జరుపుకొన్నారు. బంధువులు, మిత్రులను ఇంటికి ఆహ్వానించి వారికి తీపి పదార్థాలు అందించారు. మంగళవారం అర్ధ రాత్రి వరకు టపాసులు పేలుళ్లు, వతాబుల మురిపాలు, చిచ్చుబుడ్లు, భూచక్రాల సంప్రదాయం శబ్ద కాంతుల పరవశంలో కాగజ్‌నగర్ ప్రజానీకం మునిగింది. దీంతోపాటుగా ఇటీవల మరింత ఆధునిక రీతుల్లో రూపొందించిన బాణసంచాను కాల్చుతూ చిన్నా, పెద్దా సంబరాలు చేసుకున్నారు.



# ఘనంగా దండారి ఉత్సవాలు

ఆసిఫాబాద్, అక్టోబర్ 21, ప్రభాతవార్త

సాంప్రదాయ పద్ధతిలో దండారీ ఉత్సావాలను ఆదివాసీలు ఘనంగా నిర్వహించారు. దండారీ ఉత్సవాల్లో భాగంగా సోమవారం జిల్లా కేంద్రంలోని సందీప్ నగర్, తుమ్రిగుడ, యత్మసూర్ చెందిన ఆదివాసీలు దండారి ఉత్సవాల్లో భాగంగా డప్పు చప్పుళ్లతో కాళ్లకు గజ్జెలు కట్టుకొని ప్రత్యేక వేషాధారణతో అలరించారు. సాంప్రదాయ బద్ధంగా న్నృత్యాలు చేసుకొంటూ స్థానిక అంకమరాజు ఆలయం వరకు చేరుకొని దండారీ దేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయం వద్ద చేసిన గుస్సాడీ నృత్యాలు కనువిందు చేశాయి. దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకొని ఐదు రోజుల క్రితమే జిల్లా వ్యాప్తంగా ఆదివాసీ గుడాలు సందడిగా మారాయి. దండారీ పూజలు చేయడంతో ప్రతి ఒక్కరు సుఖశాంతులతో, అష్ట ఐశ్వర్యాలతో, పాడి పంటలతో సంతోషంగా ఉంటారని ఆదివాసులు పేర్కొంటున్నారు. ఈ కార్యక్రమంలో అత్రం రవి, జ్ఞానేశ్వర్, భుజంగ్రావు, పాండు, చిత్రు పటేల్, మహిళలు, చిన్నారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## మరుగునపడ్డ తుమ్మిడిహెట్టి ప్రాజెక్టును

# మళ్లీ తెరమీదకు తీసుకువచ్చాం

*** సిర్పూర్ ఎమ్మెల్యే డాక్టర్ పాల్వాయి హరీష్ బాబు**

చింతలమానేపల్లి, అక్టోబర్ 21, ప్రభాతవార్త



చింతలమానేపల్లి మండలంలోని డబ్బా గ్రామ రైతు వేదికలో ఈ రోజు 83 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలను సిర్పూర్ శాసనసభ్యులు డాక్టర్ పాల్వాయి హరీష్ బాబు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఉత్తర తెలంగాణకు ముఖ్యంగా సిర్పూర్ నియోజకవర్గానికి గతంలో కేసీఆర్ ప్రభుత్వం తీరని అన్యాయం చేసిందు. తుమ్మిడిహెట్టి ప్రాజెక్టును పక్కన పెట్టి కాళేశ్వరం ప్రాజెక్టును నిర్మించారు. నేను అసెంబ్లీలో పలు సార్లు తుమ్మిడిహెట్టి అంశాన్ని లేవనెట్టి మళ్లీ తెరమీదకు తీసుకువచ్చాను. ప్రస్తుతం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహారాష్ట్ర ప్రభుత్వంతో ఒప్పందం చేసుకునేందుకు సిద్ధమయ్యారు అని తెలిపారు. అంతేకాక జాతీయ రహదారి నిర్మాణం విషయంలో కూడా తానే చొరవ తీసుకున్నానని ఎమ్మెల్యే హరీష్ బ ా బ ు తెలిపారు. హ్యామ్ ఫేజ్-1 రోడ్ల కింద సిర్పూర్ నియోజకవర్గానికి కేవలం 40 కిలోమీటర్ల పంచాయతీరాజ్ రోడ్ల బీటీసీ పునరుద్ధరణ మాత్రమే మంజూరైందని, కాగా బెల్లంపల్లి నియోజకవర్గానికి 100 కిలోమీటర్లు మంజూరయ్యాయనీ, ఈ వివక్షపై తాను హైకోర్టులో రిట్ పిటిషన్ దాఖలు చేశానని తెలిపారు. సిర్పూర్ నియోజకవర్గానికి కూడా 100 కిలోమీటర్ల రోడ్లు సాధిస్తానని భరోసా ఇచ్చారు. స్థానిక సంస్థల ఎన్నికలు జరగకపోవడంతో కేంద్రం నుంచి వచ్చే రూ.6 వేల కోట్ల నిధులు నిలిచిపోయాయి అని ఎమ్మెల్యే హరీష్ బాబు మిగతా 2లో..

# తెలంగాణ గ్రామీణ బ్యాంక్‌లో ఫీల్డ్ ఆఫీసర్‌ను నియమించాలి

*** ఆదిలాబాద్ రీజనల్ మేనేజర్‌కు వినతి**

లింగాపూర్, అక్టోబర్ 21, ప్రభాతవార్త



మండల కేంద్రంలోని తెలంగాణ గ్రామీణ బ్యాంక్ (టీ.జి.బి) శాఖలో ఫీల్డ్ ఆఫీసర్‌ను నియమించాలని మంగళవారం రోజున ఆదిలాబాద్ రిజనల్ మేనేజర్‌ను వినతి పత్రాన్ని అందజేశారు. గత నెల రోజులుగా ఫీల్డ్ ఆఫీసర్ లేని కారణంగా రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని స్థానిక నాయకులు తెలిపారు. ఈ సమస్యను రీజినల్ మేనేజర్ అదిలాబాద్ వివరించినట్టు లింగాపూర్ మిగతా 2లో..

### మరుగునపడ్డ తుమ్మిడిహెట్టి ప్రాజెక్టును

# మళ్లీ తెరమీదకు తీసుకువచ్చాం

*(మొదటిపేజీ తరువాయి)*

పేర్కొన్నారు. అలాగే కర్జవెల్లి నుండి గూడెం వరకు రోడ్డు మరమ్మతు పనులను పరిశీలించారు. డబ్బా గ్రామంలో 15.40 లక్షల అంచనాలతో మంజూరైన రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. రణవెల్లి గ్రామంలో జాతీయ ఉపాధి హామీ పథకం కింద రూ.20 లక్షలతో మంజూరైన నూతన గ్రామ పంచాయితీ భవనానికి శంకుస్థాపన చేశారు.ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు వెంటనే పనులు ప్రారంభించి వర్షాలు పడేలోపు ఇండ్ల నిర్మాణాన్ని పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ సుధాకర్ రెడ్డి, ఏడీఏ మనోహర్, వ్యవసాయ శాఖ అధికారి కార్తీష్, హౌసింగ్ ఏఈ సాహిల్, పంచాయతీ కార్యదర్శులు, భాజపా జిల్లా అధ్యక్షులు ధోని శ్రీశైలం, మాజీ జడ్పీటీసీ ఎల్ములే మల్లయ్య, మండల అధ్యక్షులు దోకే రాము, కుంచాల విజయ్, మాజీ ఎంపిటిసి దుర్గం మోతిరాం తదితరులు పాల్గొన్నారు.



## సిటిజన్ సర్వేలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలి

**❊ ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే**

**ఆసిఫాబాద్, అక్టోబర్ 21, ప్రభాతవార్త**

తెలంగాణా రాష్ట్ర భవిష్యత్ రూపకల్పన కోసం ఉద్దేశించిన తెలంగాణ రైజింగ్ 2047 సిటిజన్ సర్వేకు ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోందని, ఇందులో ప్రతీ ఒక్కరు పాల్గొనాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే మంగళవారం పిలుపునిచ్చారు. ఈ సిటిజన్ సర్వేలో కేవలం తెలంగాణ నుండే వివిధ ప్రాంతాల పౌరులు పాల్గొని తమ విలువైన సమాచారాన్ని అందచేశారని, భారత దేశ స్వాతంత్ర్యానికి వంద సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా 2047 నాటికి తెలంగాణ రాష్ట్రం ఎలా ఉండాలో ప్రజల నుంచి తగు సలహాలు, సూచనలు చేపట్టడానికి రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ రైజింగ్ 2047 ఖగ సిటిజన్ సర్వేను చేపట్టిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గత వారం ప్రారంభించిన ఈ సర్వే ఈనెల 25 వతేదీ తో ముగుస్తుందని, ఈ సర్వే రాష్ట్రంలోని ప్రతీ ఒక్కరికి అందుబాటులో ఉన్న www.telangana.gov.in/telanganarising అనే వెబ్సైట్‌ను సందర్శించి ప్రతీ ఒక్కరు తమ అమూల్యమైన సలహాలు, సూచనలను అందించాలని జిల్లా కలెక్టర్ కోరారు.



## లక్షెట్టిపేటలో భారీ కొండచిలువ హల్చల్

**లక్షెట్టిపేట, అక్టోబర్ 21, ప్రభాతవార్త**

లక్షెట్టిపేటలో భారీ కొండచిలువ హల్చల్ చేసింది. మండలంలోని తిమ్మాపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని డంపింగ్ యార్డ్ సమీపంలో గ్రామస్థులు కొండచిలువను గమనించారు. దీంతో స్నేక్ క్యాచర్ అబ్బుషేక్ను పిలిపించారు. హుటాహుటిన చేరుకున్న అబ్బుషేక్ చాకచక్యంగా కొండచిలువను సురక్షితంగా బంధించారు. పెద్దంపేట సెక్షన్ అధికారి అల్తాఫ్ హుస్సేన్, బీట్ అధికారి రాజశేఖర్, చంద్రశేఖర్, ముజ్జు, రెస్క్యూ చేసిన అనంతరం అటవీ ప్రాంతంలో వదిలిపెట్టినట్లుగా గ్రామస్థులు తెలిపారు.

## ఇండ్ల పత్రాలు అందజేత

**నేరడిగొండ, అక్టోబర్ 21, ప్రభాతవార్త**

మండలంలోని చించొలి గ్రామంలో మంజూరు అయిన 48 పివిటిజి ఇండ్ల మంజూరు పత్రాలను ఎమ్మెల్యే అనిల్ జాదవ్ లబ్ధిదారులకు అందజేశారు. కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యేకు గ్రామస్తులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఇండ్ల నిర్మాణానికి భూమిపూజ చేసి పనులను ప్రారంభించారు. శాసనసభ్యుడు మాట్లాడుతూ అర్హులైన ఆదివాసులకు ఇండ్లు వచ్చేలా కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో శేఖర్, నాయకులు మాజీ ఎంపీపీ రాథోడ్ సజన్, జంగు, రాథోడ్ సురేందర్, అనిల్ యాదవ్, శ్రీకాంత్ రెడ్డి, సుజీల్, కేమ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



## లారీ ఢీకొని గాయాలు

**లక్షెట్టిపేట, అక్టోబర్ 21, ప్రభాతవార్త**



లక్షెట్టిపేట మండలం గుల్లకోట గ్రామ రాష్ట్ర రహదారిపై లారీ ఢీకొని హర్యానాకు చెందిన పవనకుమార్ అనే 40 సంవత్సరాల వయస్సు గల హార్వెస్టర్ డ్రైవర్‌కు తీవ్ర గాయాలు అయాయని లక్షెట్టిపేట ఎస్ఐ గోపతి సురేష్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం గాయపడ్డ పవనకుమార్ హర్యానా రాష్ట్రం శివన్గేట్ అర్జునగర్‌కు చెందినవాడు. వృత్తిలో భాగంగా జన్నారం మండలం తపాలాపూర్ గ్రామానికి చెందిన దాడి పవనకుమార్ యొక్క హార్వెస్టర్ పై డ్రైవర్‌గా పని చేస్తున్నాడు. మంగళవారం ఉదయం స్వంత పని నిమిత్తం గుల్లకోట గ్రామ శివారులో రోడ్డుపై నడుచుకుంటూ వెళ్తుండగా లక్షెట్టిపేట వైపు నుండి మంచిర్యాల వైపు వెళ్తున్న లారీ దీకొనడంతో తన ఎడమ కాలు తెగి రోడ్డుపై పడి తీవ్రంగా గాయపడ్డాడు. స్థానికులు గమనించి చికిత్స నిమిత్తం మంచిర్యాల ఆసుపత్రికి తరలించారు. హార్వెస్టర్ యజమాని పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని ప్రమాదానికి కారణమైన లారీని, డ్రైవర్‌ను అదుపులోకి తీసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## తెలంగాణ గ్రామీణ బ్యాంక్‌లో ఫీల్డ్ ఆఫీసర్‌ను నియమించాలి

*(మొదటిపేజీ తరువాయి)*

నాయకులు జాదవ్ రాజశేఖర్ చెప్పారు. పంట రుణాల రెన్యువల్ మరియు కొత్త రుణాల మంజూరులో జాప్యం జరుగుతుందని ఫీల్డ్ ఆఫీసర్ నియామకం అత్యవసరమని ఆయన పేర్కొన్నారు. పంట రుణాలు రెన్యువల్ కాకపోతే రైతులు అధిక వడ్డీ భారం భరించాల్సి వస్తుందని తెలిపారు. ఈ విషయంపై రీజినల్ మేనేజర్ సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు.

### జిల్లా స్థాయి చెస్ టోర్నీలో

## స్లేట్ స్కూల్ విద్యార్థుల ప్రతిభ

**జన్నారం, అక్టోబర్ 21, ప్రభాతవార్త**

జిల్లా స్థాయి చెస్ టోర్నీలో స్లెట్ స్కూల్ విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. మంచిర్యాల జిల్లా తాండూర్ మండలంలోని విద్యా భారతి హై స్కూల్‌లో ఎస్‌జిటి ఆధ్వర్యంల ఈ నెల 19వ తేదీన నిర్వహించిన అండర్ 14 విభాగం జిల్లా స్థాయి చెస్ టోర్నీలో జన్నారం మండలకేంద్రంలోని స్లేట్ పాఠశాలకు చెందిన విద్యార్థులు ప్రతిభ కనబరచి జోనల్ స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా మంగళవారం రోజున స్లేట్ గ్రూప్ ఆఫ్ స్కూల్ చైర్మన్ ఏనుగు శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ బాలుర విభాగంలో సాహిత్, నిహాల్ వర్మ అదే విధంగా బాలికల విభాగంలో రిషిమనోజ్ఞ, ఆధ్యశర్వాణి లు జిల్లా తరుపున జోనల్ స్థాయి పోటీలకు ప్రాతినిధ్యం వహిస్తారని తెలిపారు. అనంతరం జోనల్ స్థాయి చెస్ పోటీలకు ఎంపికైన విద్యార్థులను శ్రీకాంత్ రెడ్డి తోపాటు డైరెక్టర్ ఏనుగు రజిత రెడ్డి, ప్రిన్సిపాల్ శిరిన్ ఖాన్, వ్యాయామ ఉపాధ్యాయులు బానోత్ సంతోష్, మంతెన నగేష్, జోష్నా, క్రిష్ణ, ఉపాధ్యాయులు అభినందించారు.

## పోలీస్ అమరవీరుల దినోత్సవం సందర్భంగా ర్యాలీ నిర్వహణ

**రామకృష్ణాపూర్, అక్టోబర్ 21, ప్రభాతవార్త**

పోలీస్ అమరవీరుల దినోత్సవం సందర్భంగా రామకృష్ణాపూర్‌లో ఘనంగా ర్యాలీ నిర్వహించారు. టాగూర్ స్టేడియం నుండి సూపర్ బజార్ వరకు సాగిన ఈ ర్యాలీలో పాల్గొన్న పోలీసులు, విద్యార్థులు, క్రీడాకారులు, ప్రజలు జై హింద్', పోలీస్ అమరవీరులకు వందనం" నినాదాలతో పట్టణాన్ని మార్మోగించారు. ఈ సందర్భంగా పోలీస్ అధికారులు మాట్లాడుతూ దేశ భద్రత కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరులను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని, వారి త్యాగమే నేటి శాంతి భద్రతకు పునాది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై రాజశేఖర్, కాంగ్రెస్ నాయకులు పల్లె రాజు, స్థానిక క్రీడాకారులు, పోలీసులు సిబ్బంది పాల్గొన్నారు.









## శనగ విత్తనాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

**నేరడిగొండ, అక్టోబర్ 21, ప్రభాతవార్త**

మండలంలోని వాంకిడి గ్రామంలోని స్థానిక రైతు వేదికలో వ్యవసాయ శాఖ అధికారుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ హాజరయ్యారు. బెంగాలీ గ్రామ్ ఎన్ బిఈజీ 47 మోడల్ గల శనగ విత్తనాల సీడ్స్‌ను 173 మంది రైతులకు ఎమ్మెల్యే అందజేశారు.





# పోలీస్ అమరవీరుల త్యాగాన్ని స్మరించుకోవడం మన బాధ్యత

**- ఆసిఫాబాద్ ఏఎస్పీ చిత్తరంజన్**

**ఆసిఫాబాద్, అక్టోబర్ 21, ప్రభాతవార్త**

ప్రజల భద్రత కోసం ప్రాణత్యాగం చేసిన పోలీస్ అమరవీరుల త్యాగాన్ని స్మరించుకోవడం మన బాధ్యత అని ఆసిఫాబాద్ ఏఎస్పీ చిత్తరంజన్ పేర్కొన్నారు. మంగళవారం జిల్లా ఏఆర్ హెడ్‌క్వార్టర్స్‌లో పోలీస్ అమరవీరుల సంస్మరణదినంను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఎస్పీ మొదట పోలీసుల గౌరవ వందనం స్వీకరించి, జ్యోతి ప్రజ్వలన చేసి రెండు నిమిషాల మౌనం పాటించారు. అమరవీరుల స్తూపం వద్ద కాగజ్‌నగర్ డిఎస్పీ వాహిదోద్దీన్, పోలీస్ అధికారులు పుష్పగుచ్ఛాలు అర్పించి నివాళులు అర్పించారు. అనంతరం అమరవీరుల కుటుంబ సభ్యులను పలకరించారు. అక్టోబర్ 21న దేశవ్యాప్తంగా పోలీస్ అమరవీరుల సంస్మరణ దినంగా జరుపుకుంటామని, ప్రజల భద్రత కోసం ప్రాణత్యాగం చేసిన పోలీస్ వీరులను స్మరించుకోవడం మన కర్తవ్యమన్నారు. పోలీసులు ప్రజల రక్షణ కోసం నిరంతరం కృషి చేస్తున్నారని, వారి సేవలు ఎప్పటికీ మరువలేనివన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్.ఐ అడ్మిన్ పెద్దన్న, జిల్లా పోలీస్ సంఘం అధ్యక్షులు విజయ శంకర్ రెడ్డి, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రాణా ప్రతాప్, ఆసిఫాబాద్ టౌన్ ఇన్స్పెక్టర్ బాలాజీ వరప్రసాద్, ఆర్.ఐ ఎం.టి.ఓ అంజన్న, డి.సి.ఆర్.బి ఇన్స్పెక్టర్ శ్రీధర్, జిల్లాలోని సీఐలు, ఆర్ఎస్ఐలు, ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## నిందితుడిని కఠినంగా శిక్షించాలి

**- అఖిల భారత ప్రజాతంత్ర మహిళ సంఘం**

**దహెగాం, అక్టోబర్ 21, ప్రభాతవార్త**

నిండు గర్భిణీని హత్య చేసిన నిందితుడిని కఠినంగా శిక్షించాలని అఖిల భారత ప్రజాతంత్ర మహిళ సంఘం జిల్లా కమిటీ అన్నరు. దహెగాం మండలంలోని గెర్రే గ్రామంలో గిరిజన యువతీ రాణిని తన కొడుకు ప్రేమించి, కులాంతర వివాహం చేసుకున్నాడని కోపంతో 9నెలల నిండు గర్భిణీని అత్యంత క్రూరంగా హత్య చేసిన సత్యయ్యను కఠినంగా శిక్షించాలని ఐద్వా డిమాండ్ చేసింది. ఈ సందర్భంగా ఐద్వా నాయకులు మాట్లాడుతు మహిళలపై జరుగుతున్న హత్యలపై విచారణ వేగవంతం చేయాలనీ హత్య కేసు ను ఫాస్ట్ ట్రాక్ విచారణ జరపాలని బాధితులకు న్యాయం జరిగే వరకు ఐద్వా జిల్లా కమిటీ అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా కమిటీ కార్యదర్శి అనిత, సహాయ కార్యదర్శి పద్మ నాయకులు షాహిన్, కమల తదితరులు పాల్గొన్నారు.

## అస్వస్థతతో ఒకరు మృతి

**నేరడిగొండ, అక్టోబర్ 21, ప్రభాతవార్త**



బహుముఖ ప్రజ్ఞాశాలి, సామాజిక కార్యకర్త, కవి, విద్యావేత్త, డాక్టర్ గంగారం కుర్మె గత నెల రోజుల నుండి అస్వస్థతతో బాధపడుతు స్వస్థలం నేరడిగొండలో మృతి చెందారు. ప్రభుత్వ ఉద్యోగిగా కన్నా కవి గానే అందరికీ పరిచయం అని, దళిత ఉద్యమలలో చురుకుగా పాల్గొనే వారు కవిత్వంలో డాక్టరేట్‌తో పాటు పలు జాతీయ, రాష్ట్ర పురస్కారాలు పొందారని.తన మరణం దళిత జాతికి తీరని లోటని దళిత సంఘం నాయకులు, స్థానికులు తెలిపారు.



## ఏఐసీసీ ప్రెసిడెంట్ మల్లికార్జున ఖర్గేను కలిసిన బెల్లంపల్లి ఎమ్మెల్యే వినోద్

**బెల్లంపల్లి, అక్టోబర్ 21, ప్రభాతవార్త**

బెల్లంపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి సోమవారం ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేను కలిశారు. ఇటీవల అస్వస్థతకు గురై ఆసుపత్రి నుంచి ఇంటికి వచ్చిన ఖర్గేను బెంగుళూరులోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసినట్లు వినోద్ తెలిపారు. ఈ సందర్భంగా ఖర్గే ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఆ తరువాత తెలంగాణ రాష్ట్రంలో నెలకొన్న తాజా రాజకీయ పరిణామాలు, రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో అనుసరించాల్సిన వ్యూహాలు, గ్రామస్థాయిలో పార్టీ బలోపేతానికి, అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేయడానికి చేపట్టాల్సిన చర్యలపై ఏఐసీసీ అధ్యక్షుడు ఎమ్మెల్యేతో చర్చించారు. కాంగ్రెస్ పార్టీని మరింత పటిష్టం చేసే దిశగా కృషి చేస్తానని ఎమ్మెల్యే గడ్డం వినోద్ పేర్కొన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి బెల్లంపల్లి అసెంబ్లీ నియోజక వర్గంలో మెజారిటీ వస్తుందన్నారు.

## క్రికెట్ పోటీలు ప్రారంభం

**సారంగాపూర్, అక్టోబర్21, ప్రభాతవార్త**



మండలంలోని జామ్ గ్రామంలో క్రికెట్ ప్రీమియం లీగ్ పోటీలు ప్రారంభమైనవి ఈ పోటీలు ఆ గ్రామ యువకులు పట్టాభిరామ అసోసియేషన్ అధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుంది. ఈ లీగ్ పోటీలకు మండలంలో 30 జట్టులో పాల్గొంటున్నాయి. మొదటి బహుమతి 20వేల రూపాయలు, ఈ బహుమతి ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి ఇవ్వనున్నారు. రెండవ బహుమతి 10వేల రూపాయలు గా ప్రకటించారు. నేడు లీగ్ పోటీలను బిజెపిజిల్లా ప్రధాన కార్యదర్శి కరిపి విలాస్ ప్రారంభించడం జరిగింది. మాట్లాడుతు ఇందులో జట్టు సభ్యులకు అన్నిరకాల సౌకార్యాలు కల్పించడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో బిజెపి మండలాధ్యక్షుడు నరేష్, మాజీ ఎంపీపీ రాజేశ్వర్, బిజెపిమండల కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి, బీజేపీ దయాకర్ రెడ్డి, తిరుమల చారి, దేవన్న, రాజలింగు తదితర నాయకులు, క్రికెట్ జట్టు సభ్యులు, గ్రామ యువకులు పాల్గొన్నారు.

## నేటిలోగా ప్రతి ఉద్యోగి వివరాలు నమోదు చేసుకోవాలి

**- జిల్లా ఖజానా శాఖ సహాయ సంచాలకులు జి. భానుమతి**

**ఆసిఫాబాద్, అక్టోబర్ 21, ప్రభాతవార్త**



రాష్ట్ర ఆర్థిక శాఖ ఆదేశాల మేరకు కుమురం భీం జిల్లాలోని ఖజానా శాఖ నుండి వేతనాలు తీసుకుంటున్న ప్రతి ఉద్యోగి బుధవారంలోపు పోర్టల్‌లోని హెచ్ఆర్ మాడ్యూల్లో తమ వివరాలు నమోదు చేసుకోవాలని జిల్లా ఖజానా శాఖ సహాయ సంచాలకులు భానుమతి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతి ఉద్యోగి తమ ఆధార్ కార్డు, పాన్ కార్డు, చరవాణి నెంబర్ నవీకరించుకోవాలని, అన్ని వివరాలు నమోదు చేసుకున్న తర్వాత అక్టోబర్ నెలకు సంబంధించిన వేతన బిల్లులు ప్రాసెస్ చేసుకోవాలని, ఒకవేళ వివరాలు నమోదు చేసుకోనట్లయితే డిడిఓలకు అక్టోబర్ నెలకు సంబంధించిన వేతనాల బిల్లులు ఐఎఫ్ఎంఐఎస్ పోర్టల్‌లో ఓపెన్ కాదని తెలిపారు. సిపిఎస్ పరిధిలో వచ్చే ఉద్యోగులు సైతం తమ వివరాలు పర్మనెంట్ రిటైర్మెంట్ అకౌంట్‌కు అనుసంధానం చేసుకోవడంతో పాటు బ్యాంకు ఖాతా నంబరు, ఐఎఫ్ఎస్సి కోడ్, జిమెయిల్ అడ్రస్, చరవాణి నెంబర్ అనుసంధానం చేసుకోవాలని తెలిపారు.

## అటెండర్ డబ్బులు దోచుకున్న ప్రధానోపాధ్యాయుడు

**సిరికొండ, అక్టోబర్ 21, ప్రభాతవార్త**



సిరికొండ మండలం పొన్న గ్రామంలోని ప్రభుత్వ ప్రైమరీ స్కూల్‌లో ఇదే గ్రామానికి చెందిన చౌహన్ మనోహర్ అటెండర్‌గా పని చేస్తున్నాడు. ప్రధానోపాధ్యాయుడు సూర్య ప్రకాష్ జీతం డబ్బులను ఇవ్వడం లేదని ఆరోపించారు. కాగా ప్రతినెల వచ్చే 8 వేల రూపాయలను ఇవ్వడంలేదని అన్నారు. మాయ మాటలు చెప్పి ఎంతో కొంత చేతికిచ్చేవాడని తెలిపాడు. పోయిన ఏడాది 12 వేల రూపాయలను ఇచ్చినట్లు పేర్కొన్నారు. ఈ విషయం తెలుసుకున్న గ్రామస్తులు విద్యార్థుల తల్లిదండ్రులు ప్రధానోపాధ్యాయుడు సూర్య ప్రకాష్‌ను నిలదీశారు. అయితే తన తప్పును ఒప్పుకొని 61 వేల రూపాయల చెక్కును అటెండర్ మనోహర్‌కు అందజేశారని గ్రామస్తులు పేర్కొన్నారు.

## వాహనాలు తనిఖీ

**కెరమెరి, అక్టోబర్ 21, ప్రభాతవార్త**




మంగళవారం మండలంలోని తుమ్మగూడ గ్రామం వద్ద పోలీసులు నాకబండి నిర్వహించి అన్ని రకాల వాహనాలను తనిఖీ చేశారు. వాహనాల ఇన్సూరెన్స్, రిజిస్ట్రేషన్, డ్రైవింగ్ లైసెన్స్ పత్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్సై మధుకర్ మాట్లాడుతూ వాహనాలలో చట్ట విరుద్ధమైన సరుకులు చేసినట్లయితే వాహనాలు సీజ్ చేసి కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. వాహనదారుడు వాహనాలకు సంబంధించిన అన్ని పత్రాలు కలిగి ఉండాలని, హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని సూచించారు. ఈ తనిఖీల్లో 15 మంది పోలీసు సిబ్బంది ఉన్నారు.

## మంచిర్యాల జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారిగా భాగ్యవతి బాధ్యతల స్వీకరణ

**నస్పూర్, అక్టోబర్ 21, ప్రభాతవార్త**

మంచిర్యాల జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారిగా డి. భాగ్యవతి మంగళవారం పూర్తి అదనపు బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్‌లో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్‌ను మర్యాద పూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు.



# 25వ తేదీలోగా సిటిజన్ సర్వేలో పాల్గొనాలి

**- మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

నస్పూర్, అక్టోబర్ 21, ప్రభాతవార్త

తెలంగాణ రైసింగ్ విజన్ 2047లో భాగంగా మీ స్వరం మీ దార్శనికత మా భవిష్యత్తు నినాదంతో రాష్ట్ర పౌరులు రాష్ట్ర పురోగతిని ఊహించుకునే అంశాన్ని ప్రభుత్వంతో పంచుకోవాలనే ఉద్దేశంతో చేపట్టిన సిటిజన్ సర్వే కార్యక్రమంలో ఈ నెల 25వ తేదీలోగా పాల్గొని తమ అభిప్రాయాలు తెలియజేయాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఒక ప్రకటనలో తెలిపారు. 2047 నాటికి భారతదేశం 100 సంవత్సరాల స్వాతంత్రం జరుపుకునే నాటికి రాష్ట్ర ముఖ్యమంత్రి ఆకాంక్షలకు అనుగుణంగా రాష్ట్ర అభివృద్ధి, రూపొందించే దీర్ఘకాలిక రోడ్డు మ్యాప్ తెలంగాణ రైసింగ్ విజన్ 2047 అంశాలతో డాక్యుమెంటరీ తయారీలో భాగస్వామ్యం పొందేలా సిటిజన్ సర్వే చేపట్టడం జరిగిందని తెలిపారు. ఈ సర్వేలో రాష్ట్ర ప్రజలు, ఎన్ఆర్ఐలు పెద్ద ఎత్తున పాల్గొంటున్నారని, రాష్ట్రంలోని ప్రతి ఉద్యోగి ఈ సర్వేలో పాల్గొని తమ విలువైన సలహాలు, సూచనలు అందించాలని తెలిపారు. ఈ నెల 25వ తేదీ లోగా విజన్ 2047 సర్వేలో ఉద్యోగులందరూ పాల్గొనడంతో పాటు విస్తృత ప్రచారం నిర్వహించాలని తెలిపారు. రానున్న రోజులలో రాష్ట్రాన్ని అభివృద్ధి, సంక్షేమ రంగాలలో అగ్రగామిగా నిలబెట్టేందుకు ప్రభుత్వం రూపొందిస్తున్న తెలంగాణ రైజింగ్ విజన్ 2047 డాక్యుమెంటరీని రూపొందించడంలో ప్రతి రాష్ట్ర పౌరుడు భాగస్వామ్యమై సిటిజన్ సర్వేలో పాల్గొని తమ ఆలోచనలను పంచుకోవాలని, ఇందు కొరకు www.telangana.gov.in/telanganarising వెబ్ సైట్‌లో సందర్శించాలని తెలిపారు.

## సైబర్ మోసాలపై జాగ్రత్తగా ఉండాలి

**- ఎస్సై అనిల్‌కుమార్**

పెంచికల్‌పేట్, అక్టోబర్ 21, ప్రభాతవార్త

సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని ఎస్సై అనిల్ కుమార్ తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో పోలీస్ అమరవీరుల దినోత్సవం సందర్భంగా విద్యార్థినిలకు సైబర్ నేరాలు మహిళల భద్రతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ సోషల్ మీడియా వినియోగంలో జాగ్రత్తగా వ్యవహరించాలని, విద్యార్థినిలు తమ హక్కులను తెలుసుకుని ధైర్యంగా ఉండాలని అన్నారు. వేధింపులు, అత్యవసర సమయాల్లో డయల్ 100 కి సమాచారం అందించి రక్షణ పొందాలని తెలిపారు. ఈ కార్యక్రమములో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కవిత ఉపాధ్యాయ సిబ్బంది పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## భీంపూర్‌లో గాలికుంటు నివారణ టీకాలు

తిర్యాని, అక్టోబర్21, ప్రభాతవార్త

తిర్యాని మండలంలోని భీంపూర్ గ్రామంలో మంగళవారం తిర్యాని పశు వైద్యశాల ఆధ్వర్యంలో గాలికుంటు నివారణ టీకాలను పంపిణి చేశారు. ఈ సందర్భంగా పశు వైద్యాధికారి ఎస్ సాగర్ మాట్లాడుతూ పశువుల్లో ఎలాంటి అనారోగ్య లక్షణాలు కనిపించిన వెంటనే వైద్యశాలకు తీసకుని వచ్చి చికిత్స చేయించి తమ విలువైన పశు సంపదను కాపాడుకోవాలని రైతులకు సూచించారు. గాలి కుంటు వ్యాధి తీవ్రమైన శ్వాసకోశ సమస్యలకు దారితీసే అవకాశం ఉన్నందున ముందస్తు జాగ్రత్తగా టీకాలను వేయడం ఎంతో మేలని రైతులందరూ తమ పశువులకు ఈ గాలికుంటూ నివారణ టీకాలను వేయించుకుని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. అనంతరం గ్రామంలోని 143 పశువులకు టీకాలను వేశారు. ఈ కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది సురేష్, మనోహర్, రాకేష్, సంతోష్, గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.





## ప్రజాబంధు ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం

కాగజ్‌నగర్, అక్టోబర్ 21, ప్రభాతవార్త

కాగజ్‌నగర్ పట్టణంలోని ప్రజాలైఫ్ కేర్ ఆసుపత్రిలో ప్రజాబంధు ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంగళవారం ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ ఉచిత కంటి వైద్య శిబిరానికి వచ్చిన 13 మందిని పరీక్షించగా అందులో 7 గురికి ఆపరేషన్ అవసరమని వారికి విడతల వారిగా ఆపరేషన్ నిర్వహిస్తామని నిర్వాహకులు తెలిపారు. అలాగే ప్రతి మంగళవారం కంటి పరీక్షలు నిర్వహించబడునని, కంటి శుక్లాలు ఉన్నవారు, కంటి చూపు మందగించిన వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరని సిర్పూర్ శాసనసభ్యులు, ఫౌండేషన్ అధ్యక్షులు డాక్టర్ పాల్వాయి హరీష్ బాబు తెలిపారు.




## విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ

కాగజ్‌నగర్, అక్టోబర్ 21, ప్రభాతవార్త

పోలీస్ అమరవీరుల దినోత్సవం పురస్కరించుకొని విశ్రాంత ఉద్యోగుల సంఘం కాగజ్‌నగర్ యూనిట్ ఆధ్వర్యంలో మంగళవారం కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. స్థానిక రాజీవ్ గాంధీ చౌరస్తా నుంచి అంబేద్కర్ చౌక్ వరకు ర్యాలీ కొనసాగింది. ఈ ర్యాలీని ఉద్దేశించి రిటైర్డ్ సబ్ ఇన్స్పెక్టర్ ఎం. శివప్రసాద్, కార్యదర్శి పోలీస్ అమరుల త్యాగాలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు ఎం. జయదేవ్, చంద్రమౌళి, పురుషోత్తం కుమార్, అన్వర్ అహ్మద్, బావానపల్లి నర్సయ్య, విస్తారు, కిషన్ కుమార్, నారాయణ, తదితరులు పాల్గొన్నారు.



## కపాస్ కిసాన్ యాప్‌ను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

**- మండల వ్యవసాయాధికారి రామకృష్ణ**

కాగజ్‌నగర్ రూరల్, అక్టోబర్ 21, ప్రభాతవార్త

కేంద్ర ప్రభుత్వం పత్తి రైతుల కోసం ప్రారంభించిన కపాస్ కిసాన్ యాప్‌ను రైతులు సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి రామకృష్ణ అన్నారు. మంగళవారం కాగజ్‌నగర్ మండలంలోని వంజిరి రైతు వేదికలో ఆయా గ్రామాల పత్తి రైతులకు కిసాన్ యాప్ పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా రైతులకు స్లాట్ బుకింగ్, పేమెంట్ ట్రాకింగ్, ఆధార్, భూమి రికార్డుల ద్వారా సులభంగా నమోదు చేసుకోవడం వంటి సదుపాయాలున్నాయని అన్నారు. ఆధార్ నంబర్‌తో స్వీయనమోదుతో పాటుమార్కెట్‌లో రద్దీని తగ్గించడానికి ,క్యూలను నివారించడానికి స్లాట్ బుక్ చేసుకోవచ్చని అన్నారు. మధ్యవర్తుల ప్రమేయం లేకుండా నేరుగా అమ్మకాలు జరుపుకోవడంతో పాటు పేమెంట్ ట్రాకింగ్ వంటి సదుపాయాల ద్వారా లావాదేవీలలో పారదర్శకతను అందిస్తుందన్నారు. ముందుగా ప్లేస్టోర్ నుంచి కపాస్ కిసాన్ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకుని యాప్‌లో ఆధార్, భూమి రికార్డులు (పట్టాదారు పాస్‌బుక్), పంట రకం, విస్తీర్ణం, ఇతర అవసరమైన వివరాలను నమోదు చేయాలన్నారు. పత్తి అమ్మాలనుకుంటున్న మార్కెట్‌ను ఎంచుకుని స్లాట్ బుకింగ్ చేసుకోవాలని సూచించారు. కౌలు రైతులు తప్పకుండా కౌలు పత్రం తీసుకొని ఉండాలని, స్మార్ట్ ఫోన్ లేనిరైతులు వేరే వాళ్ల ఫోన్లో యాప్ ద్వారా స్లాట్ బుకింగ్ చేసుకోవచ్చని తెలిపారు. పట్టాపాసు బుక్ కలిగిన ప్రతీ రైతు వివరాలను ఏఈఓలకి అందించి ఏమైనా సలహాలు, సందేహాలు ఉంటే వ్యవసాయాధికారిని సంప్రదించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఓలు దుర్గా భవాని, రైతులు పాల్గొన్నారు.

## క్రీడల్లో గెలుపోటములు సహజం

**- ప్రధానోపాధ్యాయుడు పర్ష చంద్రశేఖర్**

కాగజ్‌నగర్ రూరల్, అక్టోబర్ 21, ప్రభాతవార్త

క్రీడల్లో గెలుపోటములు సహజమని, వాటిని క్రీడాకారులు స్ఫూర్తిగా తీసుకోవాలని ఆరెగూడ మండల జడ్పిహెచ్ఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పర్శ చంద్రశేఖర్ అన్నారు. దీపావళి పండుగ సందర్భంగా పాఠశాల ప్రాంగణంలో ఆరెగూడ యూత్, గ్రామ పెద్దల సహకారంతో నిర్వహించిన వాలీబాల్ పోటీలు మంగళవారం ముగిశాయి. ఈ పోటీలలో మొత్తం 23 జట్లు పాల్గొనగా మంగళవారం జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో బెజ్జూర్ మండలం తల్లై, ఆరెగూడ పాఠశాల జట్టు తలపడగా తల్లైజట్టు ప్రథమ స్థానంలో, ఆరేగూడ జట్టు ద్వితీయ స్థానంలో, తృతీయ స్థానంలో ఆరెగూడెం జట్టు నిలిచాయి. విజేత జట్లకు జడ్పిహెచ్ఎస్ ఆరెగూడ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ప్రత్యేక అధికారి పర్ష చంద్రశేఖర్ నగదు బహుమతితో పాటు షీల్డు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడల్లో గెలుపోటములు సహజమని, ఓడిన వారు నిరాశ పడకుండా గెలుపుకోసం ప్రయత్నించాలని అన్నారు. క్రీడల్లో గెలుపొందిన జట్లకు ఈ సందర్భంగా అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ బి పురుషోత్తం, ఉప సర్పంచ్ సంతోష్, కమిటీ సభ్యులు రౌతు పురుషోత్తం, దాము, పెంటయ్య, శ్రీకాంత్, గ్రామ పెద్దలు గిరి ప్రసాద్, బాబురావు, గణపతి తదితరులు పాల్గొన్నారు.





# పోలీసు అమరవీరుల త్యాగం సమాజానికి స్ఫూర్తిదాయకం

## - డిఎస్పీ వహిదొద్దీన్

**పెంచికల్‌పేట్, అక్టోబర్ 21,ప్రభాతవార్త**

ప్రజల రక్షణ కోసం విధినిర్వహణలో ప్రాణాలర్పించిన పోలీసు అమరవీరుల త్యాగం సమాజానికి స్ఫూర్తిదాయకం అని కాగజ్ నగర్ డిఎస్పీ వహిదొద్దీన్ అన్నారు. మంగళవారం పెంచికల్ పేట్ రక్షకభట నిలయంలో ఎస్సై అనిల్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా పోలీస్ అమరవీరుల త్యాగాలను స్మరించుకుని ఘన నివాళులు అర్పించారు. అనంతరం అయన మాట్లాడుతూ పోలీస్ అమరవీరులు తమ ప్రాణాలను ప్రజల రక్షణ, భద్రతలో చేసిన త్యాగం, నిబద్దత, ధైర్యసాహసలు ఆదర్శం అని పోలీస్ శాఖ క్రమశిక్షణకు ప్రతీక అని అన్నారు. అనంతరం స్టేషన్ ఆవరణంలో ఏర్పాటు చేసిన షటిల్ కోర్టును ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రురల్ సీఐ కుమార స్వామి పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# పోడు భూముల రైతులకు పట్టాలు ఇవ్వాలి

## - రైతు సంఘం జిల్లా కార్యదర్శి కొండు బానేష్

**బెల్లంపల్లి, అక్టోబర్ 21, ప్రభాతవార్త**

మంచిర్యాల జిల్లా భీమిని మండలం అక్కలపల్లి గ్రామంలో తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం (ఏఐకేఎస్) మండల కమిటీ ఆధ్వర్యంలో పోడు భూముల రైతులకు పట్టాలు ఇవ్వాలని నిరసన వ్యక్తం చేయడం జరిగినది. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా కార్యదర్శి కొండు బానేష్ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ బలహీన వర్గాలకు సంబంధించిన పేద రైతులు గత 50 సంవత్సరాలుగా భూములను సాగు చేసుకుంటూ జీవనోపాధి పొందుతున్నారని, భూమిని ఆధారంగా చేసుకుని సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్న పేద రైతులకు పట్టాలు ఇవ్వాలని, రైతుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చొరవ చూపాలని, పోడు భూముల విషయంలో పట్టాలిస్తామని ప్రభుత్వం చెప్పినప్పటికీ ఇంతవరకు ఇవ్వకపోవడం రైతుల పట్ల నిరక్ష్యం చేయడమేనని ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి పోడు భూములు సాగు చేసుకుంటున్నా రైతులకు పట్టాలు ఇవ్వాలని, పట్టా పాస్ పుస్తకాలు లేకపోవడం వలన రైతు భరోసా పంట రుణాలు పొందలేక పోతున్నారని, బయటి వారి దగ్గర అప్పులు తెచ్చుకొని సాగు వ్యవసాయానికి ఖర్చు చేస్తే అకాల వర్షాల వలన పంట నష్టం జరిగి పంటకు గిట్టుబాటు ధర లేక అప్పుల పాలై రైతులు ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి ఉందని, ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి సాగు రైతులకు పట్టాలు ఇవ్వాలని లేని ఎడల రైతులతో కలసి పట్టాలు వచ్చేవరకు రైతులను కూడగట్టి పోరాడుతామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో దుర్గం రాజేష్ రైతు సంఘం భీమిని మండల కార్యదర్శి, చప్పిడి అన్నారావు, దుర్గం ఇస్తారి, జుమ్మిడి శ్యామ్ రావు, దుర్గం బిక్కయ్య, చప్పిడి భీమయ్య, బుర్రి సంతోష్, చప్పిడి చిన్నయ్య, జాడి పోచయ్య, చప్పిడి పెంటయ్య, జుమ్మిడి సువాస్, చప్పిడి బుద్ధుల్, నజీర్, దుర్గం ఓంకార్ తదితరులు పాల్గొన్నారు.




# ప్రోత్సాహక బహుమతి అందజేత

**సారంగాపూర్, అక్టోబర్ 21, ప్రభాతవార్త:**

మండలంలోని జాం గ్రామంలో క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభోత్సవం జరిగింది. ఈ కార్యక్రమనికి జిల్లా గ్రంథాలయ చైర్మన్ అజ్జుమాన్, కే.ఎన్.ఆర్ ట్రస్ట్ చైర్మన్ కోర్వ నవీన్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బొల్లోజి నర్సయ్య, కాంగ్రెస్ నాయకులు జగదీశ్, నారాయణ్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా అజ్జుమాన్ మాట్లాడుతూ, యువత క్రీడల్లో పాల్గొని ఆరోగ్యంగా, మానసిక ఉల్లాసంగా, శరీరం దృఢత్వం కలిగి ఉంటుంది. మనిషి ఆలోచించే విధానంలో సానుకూల దృక్పథంతో పెంపొందించుకొని ముందుకు సాగాలని సూచించారు. క్రీడల ద్వారా క్రమశిక్షణ, జట్టుగా పనిచేసే నైపుణ్యం పెంపొందుతుందని ఈ పేర్కొన్నారు. ఈ టోర్నమెంట్‌కు ట్రస్ట్ చైర్మన్ నవీన్ రెడ్డి కోర్వ రెండవ బహుమతికి పదివేల రూపాయలు డొనేట్ చేయడం జరిగింది. ఇందులో టోర్నమెంట్ నిర్వాహకులు అంజుమన్‌ను నవీన్ రెడ్డిని శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన గురుకుల విద్యార్థినిలు

**లక్షెట్టిపేట, అక్టోబర్ 21, ప్రభాతవార్త**

తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల లక్షెట్టిపేటలో చదువుతున్న విద్యార్థినిలు స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నటువంటి అండర్ 19 విభాగంలో రాష్ట్రస్థాయి కుస్తీ పోటీలకు ఎంపిక కావడం జరిగిందని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కె. రామా కళ్యాణి ఒక ప్రకటనలో తెలిపారు. గత 18వ తారీఖున మహాత్మా గాంధీ జ్యోతిరావ్ పూలెలలో నిర్వహించిన ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా స్థాయి కుస్తీ పోటీలలో గురుకుల విద్యార్థులు కే.మానస, బి. వైష్ణవి, వై.అనుజ మంచి ప్రతిభ కనబరచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈ రాష్ట్ర స్థాయి పోటీలు ఈనెల 22 నుండి 23 వరకు వీర్ అభిమాన్య వ్యాయామశాల గణపుత్ర సంఘం సబ్జిగూడ హైదరాబాదులో నిర్వహిస్తున్నారని పీటీలు డి.రమాదేవి, సిహెచ్.మమత ఒక ప్రకటనలో తెలిపారు. ఇట్టి విద్యార్థులను పాఠశాల యాజమాన్యం అభినందించారు.



# పొనకల్‌లో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

**మామడ,అక్టోబర్21, ప్రభాతవార్త:**

మండలంలోని పొనకల్ గ్రామంలో రైతులు మొక్కజొన్న కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని మామడ ప్రాథమిక సహకార సీఈఓ గంగారాం అన్నారు. మంగళవారం పొనకల్ లో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. మళ్ళీ జిల్లాలో వర్షాలు మొదలు అయ్యాయిని, రైతులు వెంటనే ధాన్యం విక్రయించాలని సూచించారు, ఆయనతో పాటు ఏఈఓ సంతోష్ కుమార్, గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు రైతులు పాల్గొన్నారు.